# ఈ తరుణం ప్రతి భారతీయుడికి

# గర్వకారణం

- వరంగల్ క్లబ్ కార్యదర్శి రవీందర్ రెడ్డి
- వరంగల్ క్లబ్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- దేశభక్తితో మార్మోగిన ప్రాంగణం
- జెండా ఆవిష్కరణ, సందేశం
- క్లబ్ సభ్యులకు ముఖ్య సూచనలు
- విజేతలకు బహుమతుల ప్రదానం
- కార్యక్రమంలో ప్రముఖుల భాగస్వామ్యం









**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు16:** వరంగల్ క్లబ్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.క్లబ్ కార్యదర్శి రవీందర్ మూడు రంగుల త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం "వందే మాతరం", "మేరా భారత్ మహాన్" నినాదాలతో ప్రాంగణం దేశభక్తి ఉత్సాహంతో మారుమ్రోగింది.ఈ సందర్భంగా కార్యదర్శి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ తరుణం ప్రతి భారతీయుడికి గర్వకారణం, సభ్యులంతా కలిసిమెలసి ఐకమత్యంతో ఉండాలి అని పిలుపునిచ్చారు.సంయుక్త కార్యదర్శి కన్నా రెడ్డి సభ్యుల ప్రొఫైల్ సమర్పణపై దృష్టి పెట్టాలని కోరారు.ఇప్పటివరకు కేవలం 60 శాతం మాత్రమే సమర్పించారని, త్వరలో డిజిటల్ కార్డులు అందజేస్తామని తెలిపారు.కార్డు లేని వారికి ప్రవేశంలో ఇబ్బందులు ఏర్పడవచ్చని స్పష్టం చేశారు.కార్యవర్గ సభ్యుడు గోపాల్ రావు, టేబుల్ టెన్నిస్ విభాగం ఫార్మల్ ఓపెనింగ్‌కు విచ్చేసిన పోలీస్ కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు.ఆటల పోటీలలో విజేతలకు కార్యదర్శి చేతుల మీదుగా బహుమతులు అందజేయగా, రాజేష్ నాయక్ తన బాధ్యతను నిర్వర్తించారు.ఈ వేడుకకు రవీందర్, మోహన్ రెడ్డి, రిషన్ రెడ్డి, విశ్వప్రకాశ్, కోశాధికారి దుర్గాప్రసాద్ తదితర కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.మీరా సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, దేవ సహాయం, మాజీ ఎంపీ సీతారాం నాయక్, విశ్రాంత సి.ఈ. వీరయ్య, న్యాయవాది మల్లేశం, శ్రీనివాసరెడ్డి, కుంజ్ బిహారీ, డాక్టర్ ప్రవీణ్, రఘోత్తమరెడ్డి తదితర ప్రముఖుల హాజరుతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది.వేడుక అనంతరం ప్రాతఃకాల భోజనం వడ్డించగా,అధిక సంఖ్యలో విచ్చేసిన సభ్యులందరికీ కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు.